క్లుప్తంగా

పాఠశాల తనిఖీ

దొరవారిసత్రం: నెలబల్లి ప్రాథమికోన్నత పాఠశాలను స్థానిక ఎంఈఓ మస్తానయ్య బుధవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో నిర్వహించిన సరస్వతీ పూజలో పాల్గొన్నారు. హెచ్ఎం పతాంజనేయులు పాల్గొన్నారు.

భూములు ఇవ్వాలని వినతి

ఓజిలి: వెంకటరెడ్డిపాళెం పంచాయతీలోని ప్రభుత్వ భూములను నిరుపేదలైన తమకు ఇవ్వాలని రాజుపాళెం దళితులు తహసీల్దార్ లాజరస్‌కు విజ్ఞప్తి చేశారు. వారు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఉన్నతంగా ఎదగాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి జిలానీబాషా

గూడూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదవి, జీవితంలో ఉన్నతంగా ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్కే జిలానీబాషా పేర్కొన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జానకిరాంపేటలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వార్డెన్ గ్లోరీ, న్యాయవాదులు మహబూబ్ బాషా, పీఎల్వీ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సాదాబైనామాపై గ్రామసభ

దక్కిలి: మండలంలోని వడ్ల మోపూరు సచివాలయంలో సాదాబైనామాపై బుధవారం తహసీల్దార్ రమేష్‌బాబు అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ వడ్ల మోపూరు, మోపూరు వెల్లంపల్లి, దందవోలు, నడింపల్లె గ్రామాల్లో రైతులు రిజిస్ట్రేషన్ లేకుండా అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూయజమానులకు మ్యూటేషన్ ద్వారా రైతులకు హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు.

సదుపాయాలు కల్పించండి

సైదాపురం: ఉపాధి హామీ పథకం కూలీలకు ప్రస్తుతం కాస్తున్న ఎండలు తట్టుకునేలా ప్రత్యేక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఏపీడీ శ్రీహరి రెడ్డి ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనులపై సమీక్ష

గూడూరురూరల్: ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాడు- నేడు పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ ఈఓ శివప్రకాష్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన గూడూరులోని విద్యావనరుల కేంద్రంలో నాడు-నేడు పథకానికి ఎంపికైన పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓ దేవరాజులరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ ఏఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

వివాదాస్పద భూముల పరిశీలన

చిల్లకూరు: బల్లవోలు గ్రామంలో ఇటీవల వివాదాస్పదంగా మారిన సిలికా భూములను తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ పరిశీలించారు. అనంతరం సచివాలయంలో భూములు సాగు చేసుకునే వారి నుంచి పూర్తి స్థాయిలో వివరాలను నమోదు చేసుకున్నారు. ఆ భూముల సాగుదారులు, సిలికా తవ్వకాలకు అనుమతి పొందిన వారి మధ్య వివాదం నెలకొనడంతో గుదారులు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. దీంతో ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ భూములను పరిశీలించి, వివరాలను సేకరించారు.

షబేఖదర్ ప్రత్యేక ప్రార్థనలు



సహారి విందులో పాల్గొన్న ముస్లింలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని పలు మసీదుల్లో మంగళవారం రాత్రి ముస్లింలు జాగరాలు చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. షబేఖదర్ రాత్రి దివ్య ఖురాన్ అవతరించిన మహిమ గల రాత్రిగా మత పెద్దలు వివరించారు. మసీదుల్లో రాత్రంతా మేలుకుని ఖురాన్ పారాయణం, ప్రత్యేక నమాజులు చేశారు.

కోడిపందెంరాయుళ్ల అరెస్టు

సైదాపురం: అన్నంరాజుపల్లెలో నిర్వహిస్తున్న కోడి పందెం స్థావరంపై బుధవారం దాడులు చేసి, ఆ రుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. రహస్య సమాచారం మేరకు పోలీసులు అన్నంరాజుపల్లెలో దాడులు చేశారు. పందెం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.3140 నగదు, 5 కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.1.74 లక్షల విలువైన మద్యం ధ్వంసం

నాయుడుపేటటౌన్: స్థానిక ఎస్ఈబీ కార్యాలయ ఆవరణలో బుధవారం నాయుడు పేట, వెంకటగిరి ఎస్ఈబీ అధికారులు సీజ్ చేసిన రూ.1.74 లక్షల విలువైన మద్యం బాటిళ్లను ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ గూడూరు డివిజన్ ఏఈఎస్ కే జానకిరామ్ తెలిపారు. 47 అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 761 బాటిళ్ల(215 లీటర్లు)మద్యం ధ్వంసం చేశామన్నారు. ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్లు ఆర్‌యూవీఎస్ ప్రసాద్, పీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ భూపంపిణీ



కోట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కోట: 'బడుగు బలహీన వర్గాలు ఆత్మాభిమానంతో గౌరవంగా బతికేందుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగానే అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.' అని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం భూపంపిణీకి సంబంధించి పేర్ల నమోదు కార్యక్రమం గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి విచ్చేసిన పలువురు పేదలు భూముల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములు, వివాదాలు లేకుండా ఉంటే, వారికే ఇప్పించేందుకు ప్రభుత్వం భూపంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామానికి వచ్చి గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తొలివిడతలో కోట మండలంలో 233 మంది లబ్ధిదారులకు 357 ఎకరాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ నరమాల రమణయ్య, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, సర్పంచ్ వెంటకరమణమ్మ, సాయిప్రసాద్‌రెడ్డి, గురుస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.



గూడూరు: చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలి

గూడూరు: పేద,ధనిక తారతమ్యం లేకుండా అందరూ ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. స్థానిక సాధుపేట కూడలిలో వైఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బత్తిని విజయ్‌కుమార్, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. విజయకుమార్, మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, మాజీకౌన్సిలర్లు రమీజా, గిరిబాబు, చంద్రమోహన్‌రెడ్డి, సురేంద్రబాబు, అన్వర్‌భాషా,అజీజ్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

చెన్నకేశవునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

గూడూరురూరల్: చెన్నూరు దళితవాడలో నూతనంగా నిర్మించిన చెన్న కేశవస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఆలయం నిర్మించారు. ఆ ఆలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చేవూరు విజయమోహన్‌రెడ్డి దంపతులు, ముప్పాళ్ల చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మోహన్‌రెడ్డి జ్యూయలర్స్‌లో
అక్షయ తృతీయ - రంజాన్ మాసం సందర్భంగా
916 KDM BIS హోల్ మార్క్ బంగారు ఆభరణములపై తరుగులు, కూలీలు రాళ్ల ఛార్జీలు లేవు.
1 గ్రాముకు - రూ. 500/- తగ్గింపు
1 సవరకు - రూ. 4000/- తగ్గింపు
వెండి వస్తువులపై, తరుగు, కూలీలు లేవు.
అక్షయ తృతీయ రద్దీ దృష్ట్యా బంగారు నగలను ముందుగానే బుక్ చేసుకోండి.
అక్షయ తృతీయ రోజున లక్ష్మీదేవి పూజ చేసిన బంగారు ఆభరణములను లక్ష్మీదేవి ఆశీస్సులతో మీ ఇంటికి తీసుకెళ్లి అష్టైశ్వర్యాలను పొందండి.
కాకర్లవారివీధి,చిన్న బజార్, నెల్లూరు. Ph: 0861-2327549

సంక్షేమం.. అభివృద్ధిని కొనసాగించుకుందాం



చెంబేడులో బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

పెళ్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మనసారా ఆశీర్వదించి, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించుకుందామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం చెంబేడులో డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి జగన్ సర్కార్ అందించిన సంక్షేమ ఫలాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ స భ్యూరాలు నన్నం ప్రిసిల్లా, సర్పంచ్ ధర్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు బెల్లపు రాఘవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మారా బత్తిన సుధాకర్, కే రఘునాయు డు, మద్దాల సోమశేఖర్‌రెడ్డి, ఒబ్బు వెంకటరత్నం, చింతకాని మధుసూదన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని కప్పగుంటకండ్రిగ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు పెళ్లూరు అనిల్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. అనిల్‌కుమార్‌రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అదే గ్రామానికి చెందిన ధనుంజయ రెడ్డి(50) బుధవారం మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులనూ పరామర్శించారు.

బాధ్యతాయుతంగా పనిచేయండి

సైదాపురం: మనబడి, నాడు-నేడు పనులను హెచ్ఎంలు బాధ్యతాయుతంగా చేయించాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు-నేడు, గృహ నిర్మాణాల పనులపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనులపై జిల్లా కలెక్టర్ చాలా సీరియస్‌గా ఉన్నారని, గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంఈఓ దయాకర్, ఏపీఎం రాధ, హెచ్‌ఎంలు చలపతి, పార్వతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత



నగదు అందజేస్తున్న సుబ్బరావుయాదవ్

ఓజిలి: స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన బండి హిమకు వైఎస్సార్‌బీమా రూ.10 వేలు నగదును బుధవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ముమ్మడి సుబ్బరావుయాదవ్ అందజేశారు. ఇటీవల బండి హిమ భర్త మణి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో మట్టి ఖర్చులకు రూ.10 వేలు, మిగిలిన రూ.90 వేలు నగదు వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అద్దూరు గోవిందయ్య, పంచాయతీ కార్యదర్శి సిరాజ్‌బాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఉద్యోగాలకు 15 మంది ఎంపిక

చిట్టమూరు: శ్రీసిటీ సెజ్‌లోని ఏటూబీ కంపెనీలో ఉద్యోగాలకు 15 మంది ఎంపిక అయ్యారని ఆ సంస్థ ప్రతినిధి కొమరేషన్ తెలిపారు. బుధవారం మల్లాం గ్రామంలోని సీవీఎస్ఆర్ జూనియర్ కళాశాల్లో జాబ్‌మేళా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15 వేల జీతంతోపాటు, ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కంపెనీ కల్పిస్తుందని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు గోపి, ధనుంజయ పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

చిల్లకూరు: ఉపాధి హామీ పథకంలో కూలీలు పనులు చేసే ప్రాంతాల్లో వేసవిని దృష్టిలో ఉంచుకుని పలు జాగ్రత్తలు పాటించాలని ఏపీఓ గిరి సూచించారు. ఉపాధి కార్యాలయంలో బుధవారం మండలంలోని క్షేత్ర సహాయకులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో వ్యవసాయ పనులు పూర్తి కావడంతో కూలీల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నందున వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ఎండ తీవ్రతను తట్టుకునేలా చూసుకోవాలన్నారు.

రేపటి నుంచి ఆదిశంకర జయంతి ఉత్సవాలు

వెంకటగిరి: పట్టణంలోని శ్రీ శంకరమఠంలో ఆదిశంకర జయంతి ఉత్సవాలు ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆ మఠం గౌరవాధ్యక్షుడు వి సూర్యనారాయణ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 21వ తేదీ నుంచి ప్రతిరోజు నామసంకీర్తన, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

కర్షకులకు అండగా సీఎం జగన్



నవరత్నాల పథకాల ముగ్గును పరిశీలిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, నాయకులు

వెంకటగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ యంత్రసేవా పథకంలో తీర్థంపాడు సీహెచ్‌సీ కేంద్రానికి మంజూరైన ట్రాక్టర్, టీలర్‌ను బుధవారం ఆయన అందజేశారు. అనంతరం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.

యోగానందకు పరామర్శ

పట్టణంలోని వెలమపాళేనికి చెందిన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు యోగానందను రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. యోగానంద తల్లి బుధవారం మృతి చెందింది. దీంతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెలమపాళేనికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, నేతలు పి దశరథరామిరెడ్డి, పి జగన్‌మోహన్‌రెడ్డి, పులిప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బండి రమేష్‌రెడ్డి, ఆవులగిరియాదవ్, రమణారెడ్డి, ఢిల్లీబాబు, కడప బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్ తాళం అందజేస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి

ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు

వెంకటగిరి (బాలాయపల్లె): సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బాలాయపల్లి మండలం కడగుంటలో బుధవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వెందోటి కార్తీక్‌రెడ్డి, వి పార్వతి, వి అంకయ్య, నేతలు జి సురేష్, రామతులసమ్మ, రాయి దేవికాచౌదరి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాపూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పూర్తి చేయాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. రాపూరు మండలంలో బుధవారం ఆయన సుడిగాలి పర్యటన చేశారు. తొలుత మండలంలోని సిద్ధవరంలో జరుగుతున్న భూ రీసర్వే పనులను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని భూ సర్వేరాళ్లు నాటారని ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి 940 రాళ్లు వచ్చాయని ఇప్పటివరకు 630 రాళ్లు నాటామని అధికారులు తెలిపారు. అనంతరం రాపూరు న్యూఎస్సీకాలనీలోని ప్రాథమిక పాఠశాల, కండలేరు డ్యాంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులతో కొంత సేపు ముచ్చటించారు. రెండో విడత మంజూరైన నాడు-నేడు పనులను త్వరగా మొదలు పెట్టాలన్నారు. అనంతరం రాపూరు సమీపంలోని మద్దెలమడుగు వద్ద ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్‌లోని ఇళ్ల స్థలాలను పరిశీలించారు. బొజ్జనపల్లిలోని సచివాలయం తనిఖీ చేశారు. ఆయన వెంట సర్వే రికార్డుల ఏడీ హనమాన్ ప్రసాద్, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీఓ వీర్రాజు, సర్వేయర్ అశోక్, ఎంఈఓ శ్రీనివాసులు, ఏపీఎం కృష్ణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

ఘనంగా వేమిరెడ్డి జన్మదిన వేడుకలు

సూళ్లూరుపేట: రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి, చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ వేమిరెడ్డి ఆజాత శత్రువు కావడంతో ఆయన జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా చేయడం సంతోషంగా ఉందన్నారు.



కేక్ తినిపించుకుంటున్న ఎమ్మెల్యే కిలివేటి, దువ్వూరు

చిన్నచిన్న జాగ్రత్తలతో అగ్ని ప్రమాదాల నివారణ

గూడూరు: చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే, అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక శాఖాధికారి టీ చలమయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఏరియా ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు. సిబ్బంది డీ విజయ్‌కుమార్, సీహెచ్ డే విడ్సన్, ఈ శ్రీహరి, చంద్రశేఖరమ్, ప్రదీప్, ఎస్కే తాజ్‌మల్ హుస్సేన్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: అగ్నిమాపక అధికారి కుప్పయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల్లో బుధవారం అగ్నిప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు.



గూడూరు: అవగాహన కల్పిస్తున్న చలమయ్య

వెంకటగిరిలో..

వెంకటగిరి: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో అగ్నిమాపక కేంద్రం అధికారి వి నారాయణ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం



సూళ్లూరుపేట: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సూళ్లూరుపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని, నోరుందని టీడీపీ నాయకులు ఏది పడితే అది మాట్లాడితే సహించబోమని, దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని వైఎస్సార్‌సీపీ నాయకులు సవాల్ విసిరారు. టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను టార్గెట్ చేసి అసత్యమైన ఆరోపణ చేస్తుండడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, నాయుడుపేట మున్సిపాలిటీలతో పాటుగా 128 పంచాయతీల పరిధిలో సుమారు రూ. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, వాటిని చూపిస్తా మని అన్నారు. ఎం మునీష్‌రెడ్డి, తుపాకులు ప్రసా ద్, పోలూరు పద్మామిల్టన్, చిన్ని సత్యనారాయణ, జెట్టి వేణుయాదవ్, మీజూరు రామకృష్ణారెడ్డి, బద్దెపూడి మోహన్‌రెడ్డి, ఆల్లూరు రమేష్‌రెడ్డి, అలవల సురేష్ పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే

ఓజిలి: సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నీతినిజాయితీకి మారుపేరు అని, ఆయన్ని టీడీపీ నాయకులు విమర్శించడం తగదని జెడ్పీటీసీ సభ్యుడు గుంటమడుగు రవీంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పాదర్తి హరనాథ్‌రెడ్డి, ముమ్మడి సుబ్బరావు యాదవ్, బెల్లం సుబ్బనాయుడు అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సూళ్లూరుపేటలో టీడీపీ నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి ఎమ్మెల్యేను కించపరుస్తూ దూషణలు చేయడం, నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని విమర్శించడం ఏమిటని మండిపడ్డారు. నియోజవర్గంలో జరిగిన సుమారు రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు టీడీపీ నేతలకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గుంటమడుగు రఘురామరాజు, నాయకులు కొండూరు వెంకటసుబ్బరాజు, నారాయణరెడ్డి, అనీల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోండి

గూడూరు: నెల్లూరులోని డీఎస్ఆర్ కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఏర్పాటు చేస్తున్న ఐదో రాష్ట్రస్థాయి వధూవరుల పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం ప్రతినిధులు తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ ప్రాంతంలోని డాక్టర్ సీఆర్‌రెడ్డి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఈ మేరకు వారు బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వధూవరుల తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను నమోదు చేసుకునేందుకు 98661 84845, 93813 28061 నంబర్లలో ఈ నెల 21వ తేదీతోగా సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఆదిశంకరాచార్య బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు శ్రావణ్‌కుమార్, బాలాజీ, కాశీ విశ్వేశ్వర శర్మ, జనార్దన్, పవన్‌కుమార్, నారాయణ, ఐ పవన్‌కుమార్ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నేతలు

పోలేరమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తాం

నాయుడుపేటటౌన్: గ్రామదేవత పోలేరమ్మ జాతర వైభవం నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేటలోని ఎమ్మెల్యే నివాసం వద్ద బుధవారం జాతరకు సంబంధించి పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ కమిటీ చైర్మన్ గంధవళ్లి సిద్ధయ్య మాట్లాడుతూ ఈనెల 30 తేదీ ఘటోత్సవం, మే ఒకటో తేదీ పొంగళ్లు, 2వ తేదీ రాత్రి అమ్మవారి ఊరేగింపు, 3 తేదీ తెల్లవారుజామున పోలేరమ్మ విగ్రహం నిలుపుదల, రాత్రి నిమజ్జన ఊరేగింపు జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, కామిరెడ్డి రాజారెడ్డి, తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, బైనా మల్లికార్జునరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, దారా రవి, శ్రీనివాసులు రెడ్డి, దేవత కిషోర్‌శెట్టి పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతిగడపలో ఆనందం







ఓజిలి: కొత్తపేటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న హరనాథ్‌రెడ్డి, గూడూరురూరల్: చెమిర్తిలో.., గూడూరులో.. పాల్గొన్న దాసరి వెంకటేశ్వర్లు

ఓజిలి: నవరత్నాల పథకాలతో ప్రతిగడపలో ఆనందం వెల్లివిరుస్తోందని వైఎస్సార్ సీపీ తిరుపతి పార్లమెంట్ జిల్లా కార్యదర్శి పాదర్తి హరనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పున్నేపల్లె, కొత్తపేట, వరదారెడ్డికండ్రిగలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీచేశారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్

గూడూరు: సంక్షేమ పథకాల సృష్టికర్త సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఒకటో సచివాలయ కన్వీనర్ దాసరి వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబు, ధనమ్మ పాల్గొన్నారు.



రాపూరు: కరపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

రాపూరు: వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని నెల్లేపల్లి సచివాలయ కన్వీనర్ గడం శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటరమణారెడ్డి అన్నారు. వెలుగోను గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

చెమిర్తిలో జగనన్నే మాభవిష్యత్తు

గూడూరురూరల్: కందలి పంచాయతీ చెమిర్తి గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ముడి కోటయ్య, తాళ్లూరు శ్రీనివాసులు, పెంచలయ్య, వెంకటయ్య, సచివాలయ కన్వీనర్ కుంకాల నవశేఖర్ పాల్గొన్నారు.